# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.17-11-2017.**

## తాళాలు పగులగొట్టి ఇళ్ళల్లో దొంగతనాలకు మరియు దారి దోపిడీకి పాల్పడే ముగ్గురు నిందితులు అరెస్ట్

***వీరివద్ద నుండి షుమారు రూ.2.5 లక్షల విలువ చేసే బంగారం వస్తువులు నగదు మరియు సెల్‌ఫోన్ స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో రాత్రి సమయంలో తాళాలు వేసిన ఇళ్ళు గమనించి తాళాలు పగులగొట్టడం ద్వారా దొంగతనాలకు పాల్పడే ముగ్గురు నిందితులను ది.17.11.17న సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి రూ.2.5 లక్షల విలువ చేసే 10 సవర్ల బంగారం, రూ.9 వేలు నగదు మరియు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**

1) గొశాల గ్రామానికి చెందిన పోలాని కిరణ్ (27)
2) పెనమలూరుకు చెందిన షేక్ జానీబాష (24)
3) పెనమలూరుకు చెందిన వంగల ధరణేష్ (20)

**నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు :**

- 10 సవరాల బంగారం
- 1 సెల్‌ఫోన్
- రూ.9 వేల నగదు

**నిందితులు చేసిన నేరాల వివరాలు :**

| | |
|---|---|
| కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో | -1 |
| అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో | -1 |
| పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో | -1 |
| పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో | -2 |

విచారణలో పైనిందితులు చెడు వ్యసనాలకు అలవాటుపడి తేలిగ్గా డబ్బు సంపాదించేందుకు నేరాలను మార్గంగా ఎంచుకుని రాత్రి సమయాల్లో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ తాళాలు వేసి ఉన్న ఇళ్ళు తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పటమట, కంకిపాడు, పెనమలూరు, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో చోరీలు చేయడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై పాతనేరస్తులపై దృష్టి సారించి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు నిందితుల గురించి అందుకున్న పక్కా సమాచారం ఆధారంగా ది.17.11.17న విజయవాడ, ఒన్‌టౌన్, శివాలయం వీది బంగారపు షాపుల వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న పై నిందితులను అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి షుమారు రూ.2.5 లక్షల విలువ చేసే 10 సవరాల బంగారం, రూ.9 వేలు నగదు మరియు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --